MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 20 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పేదలందరికీ సొంత ఇల్లు

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వాసాలమర్రిలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ



**యాదాద్రి, తుర్కపల్లి, (క్రైమ్ మిర్రర్):** పేదలకు సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో అర్హులైన 205 మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఆకుల ఆగవ్వకు మొదటి ప్రొసీడింగ్ పత్రం అందజేశారు. అనంతరం వాసాలమర్రిలో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రూ.22.500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇలా రాబోయే మూడున్నరేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. వాసాలమర్రి గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని ఈ నెల 6న తిర్మాలపురంలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారని చెప్పారు. మొదటగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించి, 205 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయాలనే ఆలోచనలతో భూభారతి%-% 2025 తీసుకువచ్చామన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.



## భూ భారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు ఇచ్చిన ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలి

- గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోని వారికి మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**భువనగిరి,( క్రైమ్ మిర్రర్):** భూభారతి రెవెన్యూ సదస్సులో వివిధ సమస్యలపై దరఖాస్తు పెట్టుకున్న ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ కారణాల చేత భూభారతి

4లో

## నేడు రైతు భరోసా పథకం చివరితేది

- వ్యవసాయశాఖ అధికారి పద్మజ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతు భరోసా పథకం కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు పెట్టుకోవడానికి 20 చివరి తేదీ అని, రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి పద్మజ తెలిపారు..5 ,06 2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు చేసుకోవడానికి ,పట్టాదారు పాస్ పుస్తకం,డిజిటల్ సంతకం అయిన జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ ఖాతా జిరాక్స్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందించాలి అని కోరారు.

## సైబర్ నేరాల పిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- జిల్లాలో సైబర్ వారియర్స్ కు సైబర్ నేరాల పట్ల శిక్షణ కార్యక్రమం.

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** మారుతున్న కాలానుగుణంగా సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని ఉపయోగించి, సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ




3లో

## రైతు భరోసా విడుదల చేయడం హర్షం



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా విడుదల చేయడం పట్ల గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నెల్లికంటి రాఘవేందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి




**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలో జరిగింది. నూతనకల్ ఎస్సై ప్రవీణ్ కుమార్, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన గంగుల వీరాస్వామి(42) ట్రాక్టర్ తో పొలం దున్నుతుండగా అదుపుతప్పి బోల్తా కొట్టడంతో కింద పడడం తో తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం సూర్యాపేటకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## దుర్గం చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

### అదనపుకట్నం కోసం వేధింపులే కారణం!

కొండాపూర్, జూన్ 19 : అదనపు కట్నం కోసం అత్తమామలు, భర్త, మరిది వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత కేబుల్ బ్రిడ్జి మీద నుంచి దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మాదాపూర్ చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈస్ట్ అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన అంజయ్య కుమార్తె బి.సుష్మ(27)ను నేరేడ్ చెందిన గొల్లూరు ఆనంద్ అమృత్ ఇచ్చి 2025 జనవరి 31న పెండ్లి చేశారు. పెండ్లి సమయంలో కట్నం కింద ఆరు తులాల బంగారం, ఒక బుల్లెట్ రూ. 5.5 లక్షలు ఇచ్చారు. అమృత్ ఓ కంపెనీలో సాఫ్ట్ చేస్తుండగా, సుష్మ మాదాపూర్ ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్ చేస్తున్నది. గత కొద్ది రోజులుగా అదనపు కట్నం తీసుకురావాలని సుష్మను భర్త అత్తమామ లు ఆనంద్ పాలిన, మరిది జ్యోతిరాజ్ గురిచేస్తున్నారు. కట్నం విషయమై సుష్మకు అత్తమామలతో గొడవలు జరిగాయి. ఇటీవల సుష్మకు ఆరోగ్యం బాగలేకపోవడంతో గత శని, ఆదివారం ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సోమవారం అడ్డగుట్టలోని తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. ఈ నెల 18న సాయంత్రం 3 గంటలకు ఆఫీస్ వెళ్తున్నానని తల్లిదండ్రులకు చెప్పిన సుష్మ ఇంట్లో నుంచి బయటకు వచ్చింది.


## ఏఐసీసీ అగ్రనేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




**రామన్నపేట, (క్రైమ్ మిర్రర్):** రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు-బట్టె సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్-అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రామన్నపేట పట్టణంలోని బి. సి కాలనీ-ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులను పంపిణీ చేసారు.. అంగన్ వాడీ-3లో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు పలుక లను బహుకరించారు..ఏరియా ఆసుపత్రి లో రోగులను పరామర్శించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ..భారత దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు.. 150ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు ,దేష్ కీ నేత రాహుల్ గాంధీ అని కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా ప్రజామోదంతో అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించింన కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచి,తదుపరి ఎఐసిసి అధ్యక్షులు గా కాంగ్రెస్ పార్టీ ని అగ్రస్థానంలో ఉంచారన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్-కన్యాకుమారి వరకు 3500కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను తెలుసుకొని, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. న్యాయ యాత్ర ద్వారా పేద అట్టడుగు, వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమం తో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి రాహుల్ గాందీ చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. రాహుల్ గాందీని రానున్న రోజుల్లో మన దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని ఆశాభావం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలోబీనకిరేకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, చిట్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దామనూరి పృథ్వీ, రామన్నపేట మండల ఉపాధ్యక్షులు కల్లూరి శివ,కందగట్ల రాహుల్, యువజన కాంగ్రెస్ మాజీ మండలధ్యక్షులు గురిజాల మహేష్ రెడ్డి, శివ, మహమ్మద్ జానీ, సబ్బు రాజు, బుర్రి సతీష్, కళ్లెం ధర్మనందన్, సుర్వి నవీన్, పల్లెర్ల రవీందర్ రెడ్డి,అందె చంద్ యాదవ్,జక్కలి రాజు,గోలి అరవింద్,సింగరాజు యశ్వంత్, లెంకల ఉమేష్, లెంకల కోటి, సుర్వి మచ్చగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి బస్ డిపో ఇంచార్జ్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసిన

### ప్రముఖ వ్యాపార వేత్త నలపరాజు స్వామి




**సంస్థాన్ నారాయణపుర్,(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ సర్వేల్ గ్రామ ప్రజలు, చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల రాత్రి వేళల్లో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తుల పురం, అల్లందేవి చెర్వు, సర్వేల్, మల్లారెడ్డిగూడెం, గుజ్జ, కోతుల పురం, పలివెల ఆయా గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దృష్ట్యా దూరపు ప్రయాణం చేసే విద్యార్థులకు అలాగే నిత్యం బ్రతుకు దేరువు కోసం హైదరాబాద్, చౌటుప్పల్ ఆ పైన గ్రామాలకు వెళ్లే వారికి దేశంలోనే మొట్ట మొదటి గురుకుల పాఠశాల అందులో చదివే విద్యార్థి తల్లి తండ్రుల రాక పోకల బస్ సౌకర్యం సమయానికి లేకపోవడంతో చాలా ఇబ్బందికి కావున తక్షణమే పాత పద్దిలోనే బస్ సౌకర్యం కల్పించి రాత్రి సమయంలో సర్వేల్ గ్రామంలోనే ఉండే విధంగా అవకాశం కల్పించాలని నార్కట్ పల్లి డిపో ఇంచార్జ్ కి వినతి పత్రం అందజేసిన ప్రముఖ వ్యాపార వేత్త నలపరాజు స్వామి వారితో పాటు నలపరాజు చంద్ర శేఖర్, నలపరాజు రమేష్, సామ మధుకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు రాత సామాగ్రి బైబెల్టుల పంపిణీ

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం నీరజ తమ సొంత ఖర్చులతో 45 మంది విద్యార్థులకు టై బెల్ట్ నోట్ బుక్స్ పెన్నులు పలకలు సమకూర్చారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య పాల్గొని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు వివిధ సంస్థలు ముందుకు రావాలని, సమాజ సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో మాలిక వసతులు సమకూరుతాయని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ అరుణ ఉపాధ్యాయులు బొజ్జ కెనడీ,చంద్రశేఖర్ రెడ్డి, రజిత,సిఆర్పీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ఆధ్వర్యంలో, పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ కి జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్న తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన నగదు, పోగొట్టుకున్న నగదు, బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకునే చర్యలపై గురువారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, మెసేజ్ లపై క్లిక్ చేయకూడని, నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారని, అంతే కాకుండా వైద్య సహాయం, పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మె మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారని అన్నారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్లు ఇస్తూ, అధిక వడ్డీలు వసూలు చేస్తూ, వారి యొక్క డేటా మొత్తం తమ అధీనంలోకి తీసుకొని, ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కాబట్టి ఎవరు అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదన్నారు. ఈ మధ్య కాలంలో మోసపూరితమైన ఆన్లైన్ యాప్ లలో అధిక వడ్డీ ఆశా చూపి, పెట్టుబడికి రెట్టిపు సొమ్ము వస్తాయని, అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు చాలా నమోదు అవుతున్నాయని, జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ ఎన్సిఆర్పి పోర్టల్ %www.cybercrime.gov.in% లో పిర్యాదు చెయ్యాలని ప్రజలకు సూచించారు.

# మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలి




వీ లీడ్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అంబేద్కర్

**యాదగిరిగుట్ట క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** గ్రామస్థాయి నుండి మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వీలీడ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అంబేద్కర్ అన్నారు.బోస్కో సేవా కేంద్ర మరియు యాత్ర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం రైతువేదికలో జెండర్ సమానత్వం మహిళా నాయకత్వం సాధికారతపై మహిళా నాయకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాహిళలు విద్యా, ఉద్యోగ రాజకీయ మరియు ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకుగాను ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళల నాయకత్వాన్ని అన్ని స్థాయిల్లో పూర్తి స్వేచ్ఛనిచ్చి బలోపేతం చేయాలన్నారు. ఇందుకోసం



బోస్కో సేవా కేంద్రం, వీలీడ్ ప్రోగ్రామ్ ద్వారా మహిళా సాధికారత కోసం శిక్షణలు అవగాహన సమావేశాలు యాత్ర సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రెండో విడత శిక్షణ వచ్చే నెలలో నిర్వహిస్తామని, మహిళలతోపాటుగా యువత, మరియు పురుషులకు కూడా వివిధ చట్టాలు, పథకాలపై శిక్షణలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి యాత్ర సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా వివిధ గ్రామాలనుండి మహిళలు పాల్గొన్నారు.

# పోలీసులు,ప్రజల మధ్య బంధం బలోపేతమే అభయ మిత్ర లక్ష్యం

**వాజేడు, జూన్ 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** పోలీసులు,ప్రజల మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే అభయ మిత్ర లక్ష్యం అని పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల రైతు వేదికలో యువకులకు, మహిళలకు, రైతులకు అభయ మిత్రపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసులకు, ప్రజలకు మధ్య బంధాన్ని బలోపెతం చేయడమే ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు శాఖ పరంగా సిద్ధంగా ఉంటామన్నారు. అలాగే డ్రగ్స్, సైబర్ క్రైమ్, నకిలీ విత్తనాల విక్రయం, ఫోక్సో యాక్ట్, వివిధ నేరాల గురించి ప్రజలు తెలుసుకోని అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే వాహనం సీజ్ చేసి, జరిమానా విధించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. అన్ని గ్రామాలలో నేటి నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించకూడదాని, వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్స్, వాహన లైసెన్స్ తప్పనిసరిగా వాహనంలో ఉంచుకోవాలని అన్నారు.



వాహనదారులకు ఎటువంటి పత్రాలు లేకపోయినా వాహనం సీజ్ చేసి, జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అజాగ్రత్తగా నడపడం వలన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం రాంపూర్ గ్రామ యువతకు వాలీబాల్ కిట్టు అందజేశారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా అరుణోదయ యువజన సంఘం కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి అనంతరం పేద కుటుంబాలకి నిత్య అవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ప్రకాష్ మార్కెట్ చైర్మన్ గోవిందమ్మ గోపాలరెడ్డి,మాజీ మునిసిపల్ చైర్మన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్ , మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండురంగారెడ్డి ,మాజీ కౌన్సిలర్లు చంద్రమౌళి, నాయకులు శ్రీనివాస్, రాజు, భాస్కర్ రెడ్డి రఘునందన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎన్ కంపెనీ ఆధ్వర్యంలో యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఇంటర్వ్యూలు



**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర శివారులోని రాయగిరి పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో చివరి సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు గురువారం రోజున ఎంఎస్ఎన్ లాబరేటరీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రాంగణ నియమాకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.నియామకాలలో 16 మంది విద్యార్థులు ఎంపికైనారు.వారిని కళాశాల యాజమాన్యం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత ఏవో శ్రీమతి సునీత, డాక్టర్ మోహిని, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, ప్రియాంక, అమర్నాథ్,నాగరాజు, మరియు ఎంఎస్ఎన్ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ బృందం పాల్గొన్నారు.

## గాంధీ భవన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో పాల్గొన్న రహీమ్ షరీఫ్



**హైదారాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదారాబాద్ గాంధీ భవన్ లో భావి భారత ప్రధాని,ఏఐసీసీ అగ్రనేత లోక్ సభ నాయకుడు రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ కి తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

వీరమల్ల అరుణ్ కుమార్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి జనసేన నాయకుడు వీరమల్ల అరుణ్ కుమార్. చిట్యాల మండలంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిట్యాల మండలంలో ప్రైవేటు పాఠశాలలు ఇష్టా రీతిలో ఫీజులు వసూలు చేయడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## లీలావతి నివాళులర్పించిన ఎంపీ చామల



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట్ల లక్ష్మారెడ్డి సతీమణి గంట్ల లీలావతి ఇటీవల కాలంలో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం నాడు ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యుల పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చైర్మన్ కాటన్ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,జడల చిన్నమల్లయ్యా యాదవ్,దుబ్బాక గోపాల్ రెడ్డి,నీలకంఠం లింగస్వామి, అజిత్ రెడ్డి,ఏర్పుల నరసింహ, గంట్ల రవీందర్ రెడ్డి,బొంబాయి వెంకన్న, ఏర్పుల రవి,గూడపూర్ తిరుమలేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు ఇచ్చిన ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలి

గ్రామ సదస్సులో పాల్గొనక దరఖాస్తు చేసుకొని వారికి కూడా దరఖాస్తును పెట్టుకోవడానికి మరో మారు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. గురువారం భువనగిరి మండలం రాయగిరి రెవెన్యూ పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వడాయి గూడెం, జమ్మాపురం, రాయగిరి గ్రామాలకు సంబంధించిన భూభారతి సదస్సు రాయగిరిలో నిర్వహించగా రైతులకు సంబంధించిన వివిధ సమస్యలపైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భువనగిరి తహాశీల్దార్ అంజిరెడ్డి కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత 50, 60 సంవత్సరాలుగా అనేకమంది దళితులు, గిరిజనులు, పేదలు ప్రభుత్వ భూములను పెద్ద ఎత్తున సాగు చేసుకుంటున్నారని, ఆ భూముల ఆధారంగా తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. కానీ కొందరికి పట్టాలు ఇచ్చారని, కొందరికి నేటికీ ఇవ్వలేదని తెలిపారు. చాలా గ్రామాలను ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు కుటుంబంలోని పెద్ద వారి పేరుతో పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చారని కానీ నేడు ఆ కుటుంబాలు సంవత్సరాలు గడుస్తున్న కొద్ది విభజన జరిగాయని భూమి అందరు చేసుకుంటూ బతుకుతున్నారు తప్ప ఒకరి పేరు మీదనే భూమి ఉండడం వారికే పట్టాదారు పాస్బుక్ ఉండడంవల్ల మిగతా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం భూమి సేద్యం చేసుకుంటున్న వారందరికీ పట్టా సర్టిఫికెట్లు, నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భువనగిరి మండలంలో భూ పంపిణీ నిషేధం పేరుతో సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు కూడా పట్టాదారు పాస్ బుక్కులు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టం పేరుతో పేదలను అనేటి ఇబ్బందులు పెట్టిందని గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది ఈ ప్రభుత్వము భూభారతి చట్టంలో పేదలు ఎదుర్కొంటున్న ప్రతి భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. భూ సమస్యలపై స్వీకరిస్తున్న దరఖాస్తులను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ఈ సదస్సులలో అసైన్మెంట్ భూముల, డి.ఫారెస్ట్ భూముల, రాచకొండ భూముల, కాంధీ షీకుల భూముల, వక్ భూముల సమస్యలను కూడా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కూకుట్ల శ్రీశైలం, కొండమడుగు చంద్రయ్య, గౌరయ్య, కృష్ణ, బాలరాజు, స్వామి, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్తయ్య తో పాటు వివిధ గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా..యువతకు స్ఫూర్తిగా.. భవిష్యత్తు భారతానికి నాయకుడు రాహుల్ గాంధీ

సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే యోధుడు భావిభారత ఆశాజ్యోతి రాహుల్ గాంధీ

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే యోధుడు భావిభారత ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి, విదార్థులకు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు అందచేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిగర్వం, దేశ సేవ పట్ల నిబద్ధత, సామాజిక న్యాయం కోసం మీ నిరంతర కృషి మాకందరికీ ఆదర్శం. ఆయురారోగ్యాలతో, సంతోషంతో, మరెన్నో ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ దేశ సేవలో నిరంతరం ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజానాయకులు. ప్రజాస్వామ్యం సవాళ్లను ఎదుర్కొంటున్న సమయాల్లో, మీ ధైర్యం, స్పష్టత మెరుగైన, మరింత సమగ్రమైన భారతదేశం కోసం ఆశను అందిస్తాయి. సత్యం న్యాయం కోసం మీ పోరాటంలో ఈ సంవత్సరం మీకు బలం, ఆరోగ్యం, నిరంతర సంకల్పాన్ని తీసుకురావాలి. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యం బలపడుతున్నాయి. రాహుల్ గాంధీ జన్మదినాన్ని మనం ఈ రోజు ఒక్క వేడుకగా కాదు, భావితరాలకు ఆశాజ్యోతి చూపించే ఉద్యమంగా జరుపుకుంటున్నాం. ఈ పుణ్యదినాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్తలో ఆత్మవిశ్వాసం, సేవాభావం పెరగాలి. రాహుల్ గాంధీ ఆశయాలు సాకారం కావాలని మనమంతా కలసి కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, సంజీవ్, దేశాల్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణికుమార్, అరుణ్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, భాస్కర్ సప్పిడి, యూత్ కాంగ్రెస్ నాయకులు జహింగిర్, కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, మైనారిటీ సీనియర్ నాయకులు ముగ్ధుమ్, మైఖేల్, బాలయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, సీనియర్ మహిళా నాయకురాళ్లు రేష్మా, స్వరూప గౌడ్, బండి సుధ, శ్రీకాంత్, సుల్తాన్, అక్బర్, శ్రవణ్, జిబిన్, అంజి, శ్రీకాంత్, శివ గౌడ్, ఇంద్రనాథ్, పాఠశాల అధ్యాపకులు సృజన, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణేష్ నగర్ లో నివాసం ఉండే వడ్డే వెంకటేష్ అదృశ్యం



**కుత్బుల్లాపూర్, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ బండ గణేష్ నగర్ లో నివాసం ఉంటున్న వడ్డే వెంకటేష్ (48) అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా సక్కిరెడ్డిపల్లికి చెందిన వెంకటేష్, పద్మ దంపతులు ఎల్లమ్మబండ లోని గణేష్ నగర్ లో గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. ఈనెల నాలుగవ తేదీన పద్మ కూలి పనిచేయడానికి బయటకు వెళ్లేటప్పుడు భర్త ఇంట్లో ఉండగా సాయంత్రం తాను తిరిగి వచ్చి చూసేసరికి ఇంట్లో కనిపించలేదు దీనితో అతనికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చినట్లు పద్మ తెలిపింది. గతంలో కూడా ఇంట్లో నుండి బయటకు వెళ్లి సంతూరు (సక్కిరెడ్డి పల్లి)కు వెళ్లి వస్తూ ఉండేవాడని అక్కడికి కూడా ఫోన్ చేసి కనుక్కోగా ఇంతకీ అతని ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇప్పటికే వెంకటేష్ కు పెరాలసిస్ వ్యాధి వచ్చి నత్తితో మాట్లాడుతుంటాడని ఇతను ఎక్కడ కనిపించినా తమకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఘటన పైన మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంప్రదించవలసిన ఫోన్ : 9059402231 / 9392543869

# శానిటేషన్ సిబ్బందికి నమస్తే ప్రాజెక్టు పై అవగాహన సదస్సు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టుచున్న వంద రోజుల ప్రణాళిక కార్యక్రమములో భాగంగా గురువారం నాడు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమస్తే ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కమిషనర్ జ్ఞానేశ్వర్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, ఈ శ్రమ కార్డులు, పిపిఈ కిట్, శానిటేషన్ యంత్రాల కొనుగోలుకు సంబంధించిన సబ్సిడీల గురించి తోపాటు ఇతర అవకాశాలను వినియోగించడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్ చంద్రప్రకాష్, రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, శానిట ఇన్స్పెక్టర్ రమేష్, నమస్తే ప్రోగ్రామ్ స్టేట్ కోఆర్డినేటర్ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.



# జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

- రాహుల్ గాంధీ దేశానికి చేస్తున్న సేవలు మరువలేనివి
- పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** రాహుల్ గాంధీ మన దేశానికి చేస్తున్న సేవలు మరువలేనని పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్ అన్నారు. గురువారం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీలోని నెహ్రూ విగ్రహం వద్ద ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులు భారిగా హాజరై కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి హాజరయ్యారు. యన్.యస్.యు.ఐ సీనియర్ నాయకులు సన్నీ ఇమ్మనుయేల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశానికి ప్రతి క్షణం ప్రజా సమస్యలపై పోరాడుతున్న తీరును గుర్తు చేశారు. భవిష్యత్తులో రాజకీయ నాయకులుగా ప్రధాన మంత్రిగా అతని సేవలు దేశానికి మరింత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులు రాంచరణ్, ఆదర్శ్, సలీమ్, అభిషేక్, నవీణ్ నాయక్, రాహుల్ నాయక్, లక్ష్మణ్, విష్ణు, ప్రకాష్, చక్రీ, భార్గవ్, వేణు, చేతన్, పవణ్ యూనివర్సిటీ విద్యార్థులు బారి ఎత్తున హాజరయ్యారు.

# ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురికాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి

- సమస్యలపై విస్తృతంగా పర్యటించిన బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురికాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గురువారం నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారార్థం బండి రమేష్ విస్తృతంగా పర్యటించారు. బాలానగర్ డివిజన్, రాజీవ్ గాంధీ నగర్, ఎన్టీఆర్ నగర్లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇక్కడ కొత్తగా నిర్మించిన ఈద్గాలో సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ముస్లింల వినతి మేరకు ఇక్కడ ఈద్గాలో బోరు తవ్వించడం గదులకు నవీకరణ చేయడం జరిగింది. స్థానిక బస్తీల్లో రహదారులు, కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు రమేష్ దృష్టికితీసుకురాగా అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ రహదారులకు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని రమేష్ ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, బాల నరసింహ, పప్పు హుస్సే న్, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్ రెడ్డి, హర్షత్ సోను, జమ్మూ, నరేష్, ఆర్ సురేందర్, సలీం, శంకర్ గౌడ్, అనిల్, వహాజ్, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు : ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**పలివెలలో విస్తృతంగా పర్యటించిన ఎంఎల్ఏ**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..మునుగోడు మండల పరిధిలోని పలివేల లో గురువారం ఎంఎల్ఏ పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు..స్థానిక ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మమేకమై వసతులు బాగున్నాయని తెలుసుకున్నారు..పాఠశాల ఉపాధ్యాయులు పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిజమయిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే బాధ్యత నాదన్నారు..పాఠశాలలో చదువు నాణ్యత పెంచాలని సూచించారు.పదవతరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు సుశీలమ్మ ఫౌండేషన్ పేరుమీద ప్రోత్సహిస్తున్నారు.పలివేల గ్రామాని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు..పలు పింఛన్ల జాబితాను సిద్ధం చేయాలని ఎంపిడిఓ కు సూచించారు.ఎంపిడిఓ విజయభాస్కర్,విద్యుత్ ఏఈ సురేష్ కుమార్,గ్రామ కార్యదర్శి,మండల కాంగ్రెస్ నాయకులు బీమనపల్లి సైదులు,,పాల్వాయి జితేందర్ రెడ్డి,వెంకన్న,జంగిలి నాగరాజు,అనగంటి కృష్ణ,జాల మణి ,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థులు పాల్గొన్నారు.






# కెపిహెచ్బి డివిజన్ అభివృద్ధికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

■ కెపిహెచ్బి డివిజన్ అభివృద్ధి కోసం అలుపెరగని కృషి చేస్తున్న తెలంగాణ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రజలను మభ్యపెడుతూ జటిలమైన సమస్యలన్నీటిని పరిష్కరించకుండా పదేళ్లు కాలయాపన చేస్తూ గాలికి వదిలేశారు. అవసరం లేకపోయినా కొన్ని సమస్యలను ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓట్లు కోసం ప్రజలను వారి ఆధీనంలో ఉంచుకోని కొత్త సమస్యలను తయారు చేశారు. వాటిలో ప్రధానమైనవి కొన్ని.. సాయి నగర్ భూముల రిజిస్ట్రేషన్ పెండింగ్, ఎల్ఐజి 630 ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ పెండింగ్, ఫుట్ పాత్ లపై దుకాణాలు ఏర్పాటు చేయించి అనుచరులు ద్వారా వసూళ్లు మొదలు పెట్టి ట్రాఫిక్ సమస్యలు తయారు చేశారు. గోపాల్ నగర్ పార్కు స్థలాలు కబ్జాలు, హౌసింగ్ బోర్డ్స్ స్థలాలు కబ్జాలు చేశారు. కెపిహెచ్బి రమ్య గ్రౌండ్ దగ్గర ఎన్టీఆర్ పేరుతో మెమోరియల్ స్కూల్ స్టార్ట్ చేస్తున్నావని ఎలక్షన్ టైం లో ఆర్భాటానికి పోయి, చందాల రూపంలో వసూలు చేసి, ప్రభుత్వం మారిన వెంటనే స్కూల్ నిర్మాణము నిలిపివేసి, సుమారు 50 లక్షల రూపాయల ఇనుము దొంగిలించింది ఎవరు?? స్కూల్ నిర్మాణానికి చందా రూపంలో ఎలక్షన్ టైం లో కోట్ల రూపాయలు ఇస్తామన్నా ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఏమైపోయారు?? స్కూల్ నిర్మాణం ఎందుకు నిలిపివేశారు?? ప్రజల చేత ఎన్నుకోబడిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యే కనీసం వీధిలైట్లు కూడా వేయించక ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారు. తర్వాత వచ్చే ఎలక్షన్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు. పిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో త్వరలో కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్లో సాయి నగర్ భూముల రిజిస్ట్రేషన్ పెండింగ్ సమస్య పరిష్కారం అవుతుంది. అలాగే పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు ఎల్ఐజి 630 ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ మొదలవుతుంది. త్వరలో రోడ్ల విస్తరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రజలకి ఇబ్బందిగా ఉన్న ట్రాఫిక్ సమస్యలు కూడా పరిష్కరింపబడుతున్నాయి. అలాగే రమేష్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి రమ్య గ్రౌండ్ దగ్గర స్కూలు నిర్మాణం కూడా ఘనంగా ప్రారంభపడుతుంది. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి కూడా ఏర్పాట్లు జరుగుతాయి. బండి రమేష్ మాట్లాడేది తక్కువ, చేతలు ఎక్కువ ఉంటాయి. కూకట్ పల్లి



నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం నిత్యం ముఖ్యమంత్రి, అలాగే మంత్రులను కలుస్తున్న ఇంచార్జ్ 1) రేషన్ కార్డులు ప్రతి ఒక్కరు అందరూ అప్లై చేసుకోండి. 2) అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాబోతున్నాయి. 3) ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీ గడప వద్దకే రాబోతున్నాయి. 4)సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. 5) రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం సమృద్ధి కోసం అర్హులు అందరికీ ప్రభుత్వ సబ్సిడీ రుణాలు మంజూరు జరుగుతున్నాయి. 6)మహిళా సాధికారత కోసం డ్వాక్రా రుణాల మంజూరు, కుట్లు మిషన్ల పంపిణీ జరుగుతుంది. మీ కాలనీలో ఏ సమస్య ఉన్నా ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మూసాపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ధైర్యంగా కలవవచ్చు. ప్రతి సమస్య పరిష్కరింపబడుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువర్ నాయకుడు గాదె శివ చౌదరి తెలిపారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని తుక్కుగూడలోని కేఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ బిసి నాయకుల పోరాట ఫలితమే జాతీయ కులగణన సర్వే ప్రకటన..!

**సంస్థాన్ నారాయణపూర్, (క్రైమ్ మిర్రర్)::** తెలుగు నేలపై మేమెంతో మాకంత వాటా ఇవ్వాల్సిందేనంటూ ఉద్యమించిన ఉద్యమకారులు తెలంగాణ సమాజంలో బిసిల కొరకు ప్రాణత్యాగం చేసే నాయకులు ఉండటం వలన భారత కేంద్ర ప్రభుత్వం తలొగ్గి దేశవ్యాప్తంగా జాతీయ కులగణన సర్వే చేపడతామని ప్రకటన చేసింది. తెలంగాణలో బిసి నాయకుల ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేపట్టి స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలతో పాటుగా నలబై రెండు శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయం అందరికీ తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం నేటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో ఓబీసీలకు నలబై రెండు శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లును ఆమోదించలేదు కానీ దేశవ్యాప్తంగా జనాభా గణనతో పాటుగా జాతీయ కులగణన చేపడతామని చెప్పడం తెలంగాణ రాష్ట్రంలో ఒక తీన్మార్ మల్లన్న,ఒక ఆర్ కృష్ణన్న,ఒక జాజుల శ్రీనివాస్ లాంటి ఉద్యమకారుల ఉద్యమ ఫలితంగా మనం భావించాలి. స్వాతంత్ర్యం వచ్చింది గానీ దేశవ్యాప్తంగా ఉన్న ఓబిసి మెజారిటీ కులాలకు వచ్చిన స్వాతంత్రంలో రాజకీయ వాటా దక్కాల్సిందే ననే నినాదంతో మూడు దశాబ్దాల నుండి ఉద్యమం మొదలైంది దాని ఫలితమే నేడు జాతీయ కులగణన. పోరాటాలతోనే ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు సాధ్యమని నమ్మిన మల్లన్న,ఆర్ కృష్ణన్న,జాజుల శ్రీనివాస్ వంటి వారు మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాన్ని పునికిపుచ్చుకొని ఓబీసీల తరఫున ఉద్యమం మొదలుపెట్టాడు. ఈ నాయకుల ఉద్యమ ఫలితంగా నేడు రాష్ట్రంలో ఓబీసీలకు విదేశాలలో స్కాలర్ షిఫ్ తో విద్యనభ్యసంచే అవకాశం దక్కింది. ఓబీసీల గత చరిత్ర చూసుకుంటే దొరల ఘడిలలో జీతాలున్న మనకు పాలకులుగా ఎందుకు ఉండకూడదని నిరంతరం చైతన్య పరుస్తూ రాజకీయ అధికారం దిశగా ప్రజలను మళ్ళించారు. బీసీల చైతన్యమే నేడు ఒక మల్లన్న,ఒక ఆర్ కృష్ణన్న,ఒక జాజుల శ్రీనివాస్ .ఆ బీసీల చైతన్యమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఓబీసీల కులగణన కేంద్రంలో జాతీయ కులగణన సర్వే ప్రకటన. ప్రపంచ చరిత్రలో ఏ దేశంలోనైనా ప్రజల తరఫున పోరాడే నాయకులు ఉంటేనే ఏదైనా సాధ్యమని చరిత్రను అధ్యయనం చేసిన నాయకులు తెలంగాణ రాష్ట్రంలో బీసీల తరఫున నిలబడి ఓబిసిల రాజ్యాంగబద్ధమైన హక్కులను సాగిస్తున్నారు దానికి ఈ నాయకుల నిస్వార్థ సేవే కారణం. ఓబీసీలను చైతన్యం చేయటం వలనే నేడు దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఏ రాజకీయ పార్టీ కూడా ఓబీసీలను విస్మరించే స్థాయిలో లేదు దానికి కారణం ఆ జనాభాకు నిస్వార్థ నాయకులు దొరకడమే. నీ కొరకు జీవిస్తే నీలోనే ఉండిపోతావు ప్రజల కొరకు జీవిస్తే చరిత్రలో మిగిలిపోతావు అనే నినాదం ప్రజల తరఫున నిలబడి నిరంతరం ప్రజల కొరకు పోరాటం చేస్తున్న నాయకులుగా వీరికి చక్కగా వర్తిస్తుందనడంలో సందేహం లేదు. మట్టి పిసికి



ఇటుక చేసినోళ్లూ మాడు చెక్కలను తింటూ మాగానం దున్నునోళ్ళూ గంటలకు కొద్ది గుంటలలో ఉంటూ బట్టలు నేసినోళ్లూ తరతరాలుగా ఎట్టి చేసిన వాళ్ళను రాజకీయ అధికారం దిశగా మళ్ళించిన చరిత్ర మన తెలంగాణ బిసి నాయకులది. దొరలే రాజ్యాధికారంలో ఎందుకు ఉండాలే ? దొరసానులే రాజ్యాధికారంలో ఎందుకు ఉండాలి ? శ్రమజీవులు కదా చరిత్ర నిర్మాతలని చెప్పి బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారం దిశగా ప్రజలను చైతన్యం చేసిన ఫలితమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కులగణన. దేశాన్ని తమ చెమట చుక్కల ద్వారా అభివృద్ధి చేసిన ఓబిసి జనాభాకు రాజ్యాధికారం రాబోవు రోజులు దగ్గర పడుతున్నాయి. మనం కూలీలం కాదు మనం ఎవ్వరికీ బానిసలం కాకూడదు ఇకనుండి మనం రాజ్యాధికారం దిశగా పయనించాలని మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాన్ని ఎలుగెత్తి చాటి తెలంగాణ ఓబీసీలను రాజ్యాధికారం దిశగా ప్రయాణించే విధంగా మార్చివేశారు. నిజాయితీ కల్గిన మన బిసి నాయకులు చేసిన పోరాటం వలన ఓబీసీల రాజకీయ రిజర్వేషన్లు అతి తొందరలోనే నెరవేరబోతున్నవి దానికి సంకేతం మొన్న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రేపు కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జాతీయ కులగణన సర్వే. మన తెలంగాణ రాష్ట్ర బిసి నాయకులు ప్రజల కొరకు చేసిన పోరాటం నెరవేరబోతున్నది ఓబిసిల రాజకీయ రిజర్వేషన్ల కళ నెరవేరబోతుంది.



## వెనుగుమట్ల మాజీ సర్పంచ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామ మాజీ సర్పంచ్ సురిగినేని కమలాకర్ రావు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన జగన్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల జలేంధర్, మాజీ ఎంపిపి నక్క శంకర్, వైఎస్ ఎంపిపి ఆవుల సత్యం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ గందె వెంకట మాధవరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లాల నారాయణ రెడ్డి, ఇప్ప మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, లక్ష్మణ్ రావు, అంజిత్ రావు, రంజిత్ రావు, గంగారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బడంగ్పేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ అధినేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా మహేశ్వరం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, జెల్ల రమేశ్ గౌడ్, పెద్దబావి బాబు, ఇక్కే శ్రీనివాస్, బద్దం రాము గౌడ్, గిరి ముదిరాజ్, సిరిగని సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వాగు కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు: తహశీల్దార్ నరేష్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు వాగు పరివాహక భూములు కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ నేలపట్ల నరేష్ హెచ్చరించారు... మునుగోడు వాగు భూములు అక్రమంగా కబ్జా చేసి ఆక్రమించుకుంటున్నారని చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ నేలపట్ల నరేష్ కు రైతులు విన్నవించగా వెంటనే స్పందించి కబ్జా చేసిన భూమిని పరిశీలించారు.కబ్జా చేసిన వ్యక్తులను హెచ్చరించారు.. అక్రమంగా భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదని,చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# పదకొండేళ్ల బిజెపి పాలన స్వర్ణయుగం

- 2047కల్లా వికసిత్ భారత్
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు. పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు, స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు, అమృత్ పథకం కింద 3,856 కోట్లు, ఎన్టీపీసీకి 10,997 కోట్లు, విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్ధతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆరెస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన ఏడాదిన్నర కాలంలో లక్ష యాభై వేల కోట్లు నిధులు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్భై శాతానికి పైగా నిధులు ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిండని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాద్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రాయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదకొండేళ్లలో వాటిని 22 కు పెంచిందని కాంగ్రెస్ హయాంలో జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40% ఉంటే ఇప్పుడు 95%కి పెరిగిందని పదకొండవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి వచ్చిందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు కోట మల్లేశం సీనియర్ నాయకులు తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా, నంబర్ ప్లేట్ దాచినా,నంబర్లు తొలగించినా వాహనాలపై, కేసులు నమోదు చేస్తామని తెలిపిన ఎస్ ఐ చిర్ర సతీష్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సరైన డాక్యుమెంట్స్ మరియు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని 11 వాహనాలను గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీష్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేసి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా గొల్లపల్లి ఎస్సై మాట్లాడుతూ... అసాంఘిక శక్తులను ,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు , నేరాల అదుపు చేయడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే పోలీసుల లక్షమని తెలిపారు. మండలంలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు.



## అల్మాస్గూడలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అల్మాస్గూడలో నవారు మల్లారెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారు సత్యనారాయణ, మల్గరీ శ్రీధర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, దిండు శ్రీను గౌడ్, నాగేందర్ గౌడ్, నవారు ప్రభాకర్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, బోయపల్లి శ్రీనివాసరెడ్డి, వంశీ, దిలీప్ రెడ్డి, బల్వంతరెడ్డి, చంద్రం, శంకర్, మహేష్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు